
(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 240 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 25-11 - 2025 పేజీలు : 6 Digital Edition



## బాలీవుడ్ దిగ్గజ నటుడు
# ధర్మేంద్ర మృతి
### కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

వివరాలు 2లో..




## కోకాపేటలో తిరగరాసిన
# రికార్డులు
### ఎకరం ధర రూ.137.25 కోట్లు

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం
### సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## అన్ని రంగాల్లో పిల్లలు
# రాణించాలి



2లో..

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సింఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సింఎం రేవంత్ రెడ్డి



మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సింఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడ లేదని, అందుకే మారిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నాననని అన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలకు
# సిద్ధంగా ఉండాలి

2



### కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
### కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు.



## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

### వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
### సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
### జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి



## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు
### ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు
### మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు



కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బపడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్ప లేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్ అయ్యారు.

## అధికారిక వాహనం వదిలిన మాజీ సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసారు. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలి వెళ్లినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా పదవీవి రమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
### హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

న్యూఢిల్లీ,



భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

హైదరాబాద్,

తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహరాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.


# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి


## కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స




**ముంబై,**

భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు





వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్



ధర్మేంద్ర అంత్య క్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసిన వెంటనే ధర్మేంద్ర భార్య, ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.



# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

**చదువుతోనే ఉజ్వల భవిష్యత్**

**కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్**

**తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి**

**అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి**

**గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే**

**అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం**

**సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**

**కొడంగల్,**

మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా



సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (ఐఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి**

**గరేటర్ కార్పొరేటర్లకు**

**కెటిఆర్ దిశానిర్దేశం**



**హైదరాబాద్,**

జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకే పనిచేస్తుంది



మరిపెడలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన
డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

మరిపెడ నవంబర్ 24 ప్రజా వేదిక ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నేడు జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ పాల్గొని.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వ లక్ష్యం ప్రజల శ్రేయస్సే. ప్రతి రూపాయి ప్రజల కోసం ఖర్చుపెట్టబడుతుంది. ఈ ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రజాధన దుర్వినియోగం జరగదు" అని పేర్కొన్నారు.

అలాగే ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన పథకాలను గుర్తుచేస్తూ ,రైతు బంధు,, రైతు బీమా,, కొత్త రేషన్ కార్డులు,, ప్రతి ఇంటికి సన్నబియ్యం,,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవనోన్నతికి ఎలా తోడ్పడుతున్నాయో వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ,అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మరిపెడ పిఏసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మరిపెడ తహశీల్దార్ కృష్ణవేణి, ఎంపీఓ సోమ్లాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తిరుమలకుంటలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**సంక్షేమ పథకాలతో ప్రజల నమ్మకం గెలుచుకుంటున్న ప్రభుత్వం: కాంగ్రెస్ నేతలు**

**అశ్వరావుపేట నవంబర్ 24 ( ప్రజావేదిక ) ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట పంచాయతీలో సోమవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సీసీ సత్యనారాయణ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ప్రజల సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని తెలిపారు.ప్రతి కుటుంబం అభివృద్ధి దిశగా ముందుకెళ్లేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రగతి పథకాలతో ముందుకు సాగుతున్నారని వ్యాఖ్యానించారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు, గౌరవప్రద జీవనానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమంలో గ్రామదీపికలు మామిడి వెంకమహాలక్ష్మి, జుజ్జురి రేఖ, హైమ, దీపికా, కాంగ్రెస్ నాయకులు జుజ్జురి దుర్గారావు, కోర్సా రాజేష్, టీఎసీ సభ్యుడు పల్లెల రామలక్ష్మయ్య, బొడ్డు సత్తిబాబు, చేవల మహేష్, కొనాకళ్ల లచ్చియ్య, గడ్డం యేసు, కొనా రోశయ్య, కొనా లక్ష్మణ రావు, మరియమ్మ, తరుణ్, నాగు, మనోహర్, మహిళా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్

తిరుమలాయపాలెం నవంబర్ 24 ( ప్రజా వేదిక ) ప్రతినిధి కూరపాటి ఉపేందర్



ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదల కుటుంబాలకు సంక్షేమం పథకాలు అందజేస్తూ వారి అభివృద్ధి కోసం నిరంతరం సేవ చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ అన్నారు. తిరుమలా యపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహాయంతో మండలంలోని 42 మందికి మంజూరైన 42 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ...నిరుపేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తూ సేవలు చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొడ మంగీలాల్,ఎమ్మార్వో లూథర్,ఎంపిడిఓ సిలార్ సాహెబ్, డిప్యూటీ తాహసిల్దార్ సుధీర్, ఆర్ ఐ లు పవన్, లక్ష్మణ్ ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పట్టా లో భూమి... క్షేత్ర స్థాయి లో మాయం.





తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు దంపతులు ఆందోళన.
కార్యాలయంలో ప్రధాన ద్వారం వద్ద నేల పై పడుకుని నిరసన

నేలకొండపల్లి నవంబర్ 24 ప్రజావేదిక న్యూస్:పట్టాదారు రికార్డులో ఉన్న తమ భూమి ఎక్కడుందో చూపించాలని రైతు దంపతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారం కు అడ్డుగా పడుకుని విన్నూత నిరసన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన కొలిపాక రామదాసు. భారతమ్మ దంపతులకు సర్వే నెంబర్ 229 లో 2 ఎకరాల 36 కుంటల భూమి ఉంది. ఇందుకు సంబంధించిన రికార్డులు ఉన్నాయి. కానీ క్షేత్ర స్థాయిలో భూమి దాదాపు 36 కుంటల భూమి తక్కువగా ఉందనిపలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. తమ కు చెందిన 2.26 ఎకరాలకు హద్దులు నిర్ణయించాలని బాధితులు మండల, జిల్లా అధికారులను పలుమార్లు కలిసి గోడు వినిపించారు. అధికారులు స్పందించకపోవటంతో చివరకు హైకోర్టు ను కూడ ఆశ్రయించారు. సర్వే చేసి క్షేత్ర స్థాయిలో భూమి ని చూపించాలని న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. ఈ మేరకు గతంలో జిల్లా సర్వేయర్, అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించారు. బాధితులు తమకు వెంటనే న్యాయం చేయాలని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కు దిగారు. ప్రధాన ద్వారం కు అడ్డుగా పడుకుని విన్నూత నిరసన వ్యక్తంచేశారు. తమకు మా భూమి ని అప్పగించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యాలయం అధికారులు వచ్చి తహశీల్దార్ రాగానే సమస్య ను వివరించండి అని నచ్చచెప్పటంతో ఆందోళన విరమించారు. తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ను వివరణ కోరగా... భూమి కి సంబంధించిన 36 కుంటల భూమి గువ్వలగూడెం-ముజ్జుగూడెం రహదారి నిర్మాణంలో కలిసిందని సర్వేయర్ లు నివేదిక ను అందించార ని తెలిపారు.

# పాలకులారా పేద ప్రజల గోడు పట్టించుకోరా ...

ఏడవ రోజుకు చేరిన నిరసన దీక్ష
పాలకులు,అధికారులు ఇప్పటికైనా మేల్కొని నష్టపోయిన ప్రజలకు న్యాయం చేయాలి
భూస్వాముల ఆధీనంలో ఉన్న వందల ఎకరాల లెక్కలు తేల్చాలి
వందల ఎకరాల భూస్వాములపై ప్రభుత్వానికి, అధికారులకి అంత ప్రేమ దేనికి???
డిమాండ్ చేస్తున్న సిపిఐ

**అశ్వరావుపేట నవంబర్ 24 ( ప్రజావేదిక ) ప్రతినిధి**



అశ్వరావుపేట సర్వే నెంబర్ 1228 లో ప్రభుత్వ భూములో పేద ప్రజలు నిర్మించుకున్న గుడిసెలను నిర్దాక్షిణ్యంగా కూల్చేసిన అమానవీయ చర్యకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఏడవ రోజుకు చేరింది. పాలకులు, అధికారులు దిగివచ్చి నష్టపోయిన పేద ప్రజలకు న్యాయం చేయాలని చేపట్టిన ఈ దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు తెలియజేస్తూ సిపిఐ, పేద ప్రజలు చేసే పోరాటం లో వారికి మద్దతుగా తామందరం నడుస్తామని తెలియజేశారు. అశ్వరావుపేటలో భూస్వాముల ఆధీనంలో కొన్ని వందల ఎకరాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు కష్టపడి గుడిసెలు నిర్మించుకొని 5,6 సంవత్సరాలుగా నివసిస్తున్న తరుణంలో వాటిని కూల్చేయడం క్రూరమైన చర్యగా వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పాలకులు, అధికారులు ఇప్పటికైనా మేల్కొని నష్టపోయిన ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించి, వారికి నష్టపరిహారాన్ని ఇవ్వాల్సిందిగా సిపిఐ పార్టీ శ్రేణులు, బాధిత ప్రజలు డిమాండ్ చేస్తున్నాయి. అశ్వరావుపేటలో భూస్వాములు ఆధీనంలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూమి లెక్కలు తేల్చుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి ముందుకు తీసుకువెళతామని సిపిఐ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం విలేకరులతో మాట్లాడుతూ గత 5,6 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 1228 లోని ప్రభుత్వ భూములో పేద ప్రజలు అడవి నరికి,గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తూ వస్తున్నారు. అట్టి ప్రజల ఇళ్లను దౌర్జన్యంగా ఎటువంటి సమాచారం లేకుండా ప్రభుత్వం, అధికారులు, పోలీసులు కూల్చేయటం దుర్మార్గపు చర్య అని, ఒకపక్క ప్రభుత్వం పేద ప్రజలు ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుంటే వాటిని తొలగించవద్దని చెబుతున్న, అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు దానిని పక్కనపెట్టి వారికి ఇష్టారాజ్యంగా పేదల ఇళ్లను కూల్చి వేస్తూ,పేదలపై ఇష్టారాజ్యంగా దౌర్జన్యానికి తెగబడుతున్నారు. అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా తమ వైఖరినే మార్చుకోవాలి అని, ప్రజలను ఇలా కష్టపెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, నష్టపోయిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు లో భాగంగా చీరల పంపిణీ

**జడ్చర్ల ప్రజా వేదిక ప్రతినిధి నవంబర్ 24**



జడ్చర్ల పట్టణం లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ యూనిఫాం చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న ఇందిరమ్మ యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమంలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘాల మహిళలకు యూనిఫామ్ చీరలను స్వయంగా అందజేశారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత వేగంగా ప్రజలకు చేరేలా కృషి చేస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు గ్రామీణ మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని, ఆర్థిక స్వావలంబనను అందించే వేదికలని, వాటిని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## మత్స్యశాఖ సహకార సంఘాలకు చేప పిల్లల పంపిణీ

తిరుమలాయపాలెం, నవంబరు 24 ( ప్రజా వేదిక ) ప్రతినిధి కూరపాటి ఉపేందర్:



తిరుమలాయపాలెం మత్స్యశాఖ కార్మికుల బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సోమవారం తిరుమలాయపాలెం మండలంలో నిర్వహించబడింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల మత్స్యశాఖ సభ్యులు ఓరా వెంకటేశ్వర్లు, తురక వేణు, కృష్ణల ఆధ్వర్యంలో జల్లేపల్లి మత్స్యశాఖ సంఘానికి చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒరా వెంకటేశ్వర్లు తగడబోయిన కృష్ణ రామన బోయిన వెంకటేశ్వర్లు రామన బోయిన నరసయ్య జల్లేపల్లి మత్స్యశాఖ సభ్యులు చింతల వెంకన్న, దడిదల రమేష్, సంకరబోయిన యల్లయ్య, దడిదల అశోక్, పందిరి రమేష్, దువ్వ రాజబాబు, భద్రయ్య, మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు. చేప పిల్లల పంపిణీతో జల్లేపల్లి గ్రామంలోని చెరువులలో చేపల ఉత్పత్తి మరింత పెరుగుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చేపల పెంపకాన్ని ఆధునిక విధానాలతో అభివృద్ధి చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాల ఆర్థిక పురోగతి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేయాలని సభ్యులు కోరారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ కోసం సిబ్బంది శ్రమించారు.

## రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన కల్లూరు ఏసిపి. వసుంధర యాదవ్.



కల్లూరు ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.

కల్లూరు ఎసిపి గా నియమితులైన చార్జ్ తీసుకున్న ఐపీఎస్ అధికారి వసుంధర యాదవ్. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిశారు దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం మంత్రి తుమ్మల లని కలిసిన ఏసీ పి వసుంధర యాదవ్ తో పాటు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కూడా కలిశారు.

## సత్తుపల్లి ఐపీఎస్ అధికారి నీ మర్యాదపూర్వకంగా కలిసిన.బిజెపి. నాయకులు.







సత్తుపల్లి ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.

సత్తుపల్లి కి కొత్తగా విచ్చేసిన ఐపీఎస్ అధికారి వసుంధర యాదవుని ఈరోజు ఏసీబీగా చార్జ్ తీసుకున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ప్రమీల రాణి దశదిన కార్యక్రమం నికి విచ్చేసిన తుమ్మల



సత్తుపల్లి ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.

మిక్కినేని నరేందర్ తల్లి గారు శ్రీమతి మిక్కిలినేని ప్రమీల రాణి దశదిన కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు విచ్చేయడం జరిగింది.

## కాటేపల్లి కిరణ్ నీ పరామర్శించిన. టిజీ ఐడిసి.. చైర్మన్ మువ్వ

కల్లూరు ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.



కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ నీ ఆరోగ్య రీత్యా పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ. టిజీ ఐడిసి. చైర్మన్ ముచ్చ విజయ్ బాబు స్వామి. డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగిలేటి ముచ్చా అభిమానులు పాల్గొనడం జరిగింది.

# లేబర్ కోడ్ ల రద్దు కు పోరాటం : ఐఎన్టీయూసీ

-బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.

సత్తుపల్లి ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.



స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనలతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని , కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల తో పాటు సింగరేణి ఐక్య కార్మిక సంఘాలు మన సింగరేణి సంస్థను , కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి చేసే పోరాటాలు , నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ఐఎన్టియుసి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొని జాక్ కార్యాచరణను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడం వల్ల కార్మికులకు అనేక ఇబ్బందులు కలుగుతాయని ఈ కోడ్ లు అమలులోకి వస్తే కార్మిక సంఘాల ఉనికి కోల్పోవడమే కాక కార్మికులు సమ్మె హక్కు కోల్పోవడం , పని గంటల పెంపు , ఉద్యోగ భద్రత కోల్పోవడం తో పాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతి కార్మికుడు తన హక్కులను కాపాడుకోవడం కోసం తను పనిచేసే సంస్థను కాపాడుకోవడానికి ముందు వరుసలో ఉండి ఐక్య కార్మిక సంఘాల పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు , వివిధ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న టిజీ ఐడిసి.. చైర్మన్ ముచ్చ





కల్లూరు ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.

కల్లూరు మండల పరిధిలో దారుక బంజర్ నందు జరుగుతున్న తెలుగు ప్రజల ఆరాధ్య దైవం. నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలో ఎన్టీఆర్ కుమారులు హరికృష్ణ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ డి సి సిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య తో కలిసి పాల్గొని అన్నగారి గొప్పతనం కీర్తి ప్రతిష్టలు గురించి ప్రసంగించిన. టిజీ ఐడిసి. చైర్మన్ ముచ్చా విజయబాబు స్వామి ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే.

కల్లూరు ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24



కల్లూరు పట్టణం నందు వ్యవసాయ మార్కెట్ యార్డులో స్వయం సహాయక సంఘాల సభ్యుల ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి మట్టరాగమయి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ మీ అందరి చల్లని దీవెనలతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు మహిళా సోదరీమణులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రియతమ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తుంది మీరందరూ తీసుకొచ్చిన ఇందరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం ఉచిత విద్యుత్ ఉచిత బస్సు సన్న గుడ్లకు బోనస్ రేషన్ కార్డులు ఇందరమ్మ ఇల్లు ఇస్తుంది గత పాలకులు కనీసం ఆలోచన కూడా చేయలేదు తెలంగాణ రాష్ట్ర మహిళ సోదరీమణులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చీరల పంపిణీకి శ్రీకారం చుట్టింది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా సోదరీమణులకు అందరికీ చీరల పంపిణీ చేస్తాం అని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మహిళా సోదరీమణులకు వివరించి చెప్పడం జరిగింది అనంతరం తల్లాడ మండలం కు చెందిన 64 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు. రూ. 17 91 500. ఎమ్మెల్యే రాగమయి పంపిణీ చేయడం జరిగింది సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఉద్దేశించి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ

పేద ప్రజలకు వైద్యం ఖర్చులు భారం కాకుండా ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి పేరిట లబ్ధిదారులకు అందిస్తున్నదని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే రాఘవయ్య దయానంద్ మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మతి మట్ట రాగమయి దయానంద్ ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తల్లాడ కల్లూరు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు డ్వాక్రా మహిళా స్వయం సంఘాల వారు ఉన్నత అధికారులు మరియు తల్లాడ కల్లూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అలా వారందరూ పాల్గొనడం జరిగింది.

# కూసుమంచి మండలం జక్కపల్లి గ్రామంలో నలబోలు భిక్షారెడ్డి కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

కూచుమంచి. ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్. నవంబర్ 24.



కూసుమంచి మండలం జక్కపల్లి గ్రామానికి చెందిన నలబోలు భిక్షారెడ్డి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య . ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి ప్రతినిధి. ప్రజా వేదిక. న్యూస్. నవంబర్ 24

సత్తుపల్లి మండలం రామనగరం గ్రామానికి చెందిన నాగబత్తిని చంటి మనవరాలు అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కార్యక్రమంలోబి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో ఇందిరమ్మ చీరలు పంపిణీ.



నేలకొండపల్లి నవంబర్ 24 ప్రజా వేదిక న్యూస్

ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. భైరవునిపల్లి గ్రామంలో చీరలు పంపిణీ కార్యక్రమంలో సంఘ చైతన్య సమైక్య సంఘం అధ్యక్షురాలు మల్లెబోయిన పుష్ప, కార్యదర్శి ఆలేటి శ్రీలక్ష్మి పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... ప్రభుత్వం పుట్టింటి సారె మాదిరిగా ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు గోపి నాగలక్ష్మి, మరికంటి శైలజ, ఓం సాయి సమైక్య అధ్యక్షురాలు బొమ్మ కవిత, కార్యదర్శి దివ్య, మహిళలు మౌనీక,రాంబాయి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఇందిరమ్మ చీరలు పంపిణి కార్యక్రమం ప్రారంభించిన.





సత్తుపల్లి ప్రతినిధి. ప్రజా వేదిక. నవంబర్ 23.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి పట్టణంలోని. ఎమ్మార్.గార్డెన్ లో సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం మరియు పెనుబల్లి మండలంకు చెందిన డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు మరియుకల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ...... ఈ కార్యక్రమం లో. డి ఆర్ డి ఓ. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు ఎమ్మార్వో., ఎంపీడీవో.లు, ఎండిఓ.లు,కల్లూరు ఏఎంసీ. చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి %ఖఎఔ% చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ 3 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి ప్రభుత్వ అన్ని శాఖ అధికారులు ,, సత్తుపల్లి మండలం, పెనుబల్లి మండలం, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మూడు మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ మహిళలు,డ్వాక్రా మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %అంబఊ% నాయకులు పాల్గొన్నారు....... ..

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్నను పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

మరిపెడ నవంబర్ 24 ప్రజా వేదిక ప్రతినిధి


మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, విశ్రాంతి తీసుకోవాలని, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ,తగు సూచనలు తెలిపారు, వారి వెంట, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ పట్టణ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, కాలం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, షేక్ అఫ్జల్,మరిపెడ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాష్పంగు రవికాంత్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు

## కాంగ్రెస్ తోనే పంచాయతీల అభివృద్ధి పోనాయిగూడెంలో భారీగా కాంగ్రెస్ లో చేరిక తుంబూరు దయాకర్ రెడ్డి,





నేలకొండపల్లి నవంబర్ 24 ప్రజా వేదిక న్యూస్ :

పంచాయతీలు కేవలం కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతాయని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి అన్నారు. మండలం లోని కోనాయిగూడెంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్లో చేరారు. వీరికి దయాకర్రెడ్డి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధి ని కోరుకునే వారు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు. మునుపెన్నడూ లేని, విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. స్థానిక అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ జెండాఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రతీ కార్యకర్త కష్టపడి సైనికుల్లా పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,నాయకులు నెల్లూరి భద్రయ్య, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బొండయ్య, మామిడి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఊరురా ఇందిరమ్మ చీరల పంపిణీ పండుగలా

నేలకొండపల్లి నవంబర్ 24 ప్రజా వేదిక న్యూస్:

మండలం లోని వివిధ గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. మండలం లోని చెన్నారం, కోరట్లగూడెం, కోనాయిగూడెం,





"నేలకొండపల్లి, రాజేశ్వరపురం, అమ్మగూడెం తదితర గ్రామాలలో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీనివారెడ్డి, క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, వందనం నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, బట్ట పోతుల కిరణ్, సుల్తాన్ వీరబాబు,జోగుపర్తి కృష్ణ, గ్రామ దీపికలు గంజికుంట్ల వరలక్ష్మి, కొక్కిరేణి నాగమణి, పాకనాటి కన్నారెడ్డి. నంబూరి రామారావు, మార్తి కోటి, కొత్తపల్లి సుబ్బయ్య. పంచాయతీ కార్యదర్శి నోసిన రవి, తదితరులు పాల్గొన్నారు..